# కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ శనివారం 26 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 19, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ మృతి



బెంగళూరు ఏప్రిల్ 25(నిఘా న్యూస్): ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్ అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు-

..మిగతా 2లో

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలుపు



హైదరాబాద్ ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. ఆయనకు 63 ఓట్లు వచ్చాయి. భాజపా

..మిగతా 2లో

# పీవోకేను భారత్‌లో కలపాలి

### మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి
### ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి మద్దతు
### పీపుల్స్ ప్లాజా వద్ద కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ సీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన పీవోకేను భారత్‌లో కలపాలన్న రేవంత్ రెడ్డి. ఉగ్రవాదం నిర్మూలనలో కేంద్రానికి సంపూర్ణ మద్దతిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీని గుర్తుకు తెచ్చుకుని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పి పీవోకేను భారత్‌లో కలపాలని ఆయన సూచించారు. ఇవాళ సాయంత్రం పహల్గాంలో ఉగ్రదాడిని నిరసిస్తూ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

**ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులు**

ఈ ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ విజయశాంతి, వీహెచ్, దానం నాగేందర్, షబ్బీర్ అలీ, బల్మూరి వెంకట్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి

..మిగతా 2లో



## పాకిస్తానీలు దేశం విడిచి వెళ్లాలి

### తెలంగాణ డీజీపీ జితేందర్



హైదరాబాద్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్): తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చట ప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు

..మిగతా 2లో



## అమెరికా కోసమే ఉగ్రవాదులను పెంచి శిక్షణ కల్పించాం

### పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు

లాహోర్ ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డీ కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయట పెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది. దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే, పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు,

..మిగతా 2లో

# కాళేశ్వరం నిర్మాణంలో... డ్యాం సేఫ్టీ ఉల్లంఘన

### ఆనకట్టల డిజైన్ మొదలు నిర్మాణం, నాణ్యత, నిర్వహణ లోపాలు

- సీకెంట్ పైల్ కటాఫ్స్‌లో నాణ్యత లేకనే కుంగిన పిల్లర్
- జలసంఘం పరిశీలనలో డీపీఆర్ ఉండగానే బ్యారేజీల నిర్మాణం
- అన్నారం, సుందిళ్ల నుంచి నీటి మళ్లింపు సురక్షితం కాదు
- సాంకేతిక పరీక్షలు పూర్తి కాకముందే గ్రౌటింగ్ చేయడం సరికాదు
- వివిధ పరీక్షల ఫలితాలను విశ్లేషించి తగిన సిఫారసులు
- జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెల్లడి

హైదరాబాద్ ఏప్రిల్ 25 (నిఘా న్యూస్): మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి డిజైన్ మొదలు నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అన్ని స్థాయిల్లోనూ లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసింది. మేడిగడ్డ ఆనకట్టలోని ఏడో బ్లాక్‌ను సురక్షితంగా తొలగించడం లేదా స్థిరీకరణ చేయాలని నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. బ్యారేజీలు దెబ్బ తిన్నందున అన్నారం, సుందిళ్ల నుంచి సైతం నీటి మళ్లింపు సురక్షితం కాదని స్పష్టం చేసింది. మూడు ఆనకట్టలకు సంబంధించి అన్ని అంశాలను విస్తృతంగా అధ్యయనం చేయాలన్న కమిటీ, భవిష్యత్తులో ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైతం సూచించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ఆనకట్ట ఏడో బ్లాక్‌లోని పిల్లర్ కుంగిపోవడంతో పాటు అన్నారం, సుందిళ్ల ఆనకట్టల్లోనూ సమస్యలు తలెత్తడంతో సమగ్ర అధ్యయనం చేసి తగిన సిఫారసులు చేయాలని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించడంతో పాటు ఉన్నతాధికారులతో

..మిగతా 2లో



ఫాలో అప్ డ్రిల్లింగ్ లేక పోవడంతో జీపీఆర్, ఈఆర్‌టీ, భూకంప పరీక్షలు అసంపూర్ణం

## ఎవడయ్య జాగీరని... కాళేశ్వరం కట్టారు



మీరే డిజైన్ చేశారు, మీరే కట్టారు. మీరుండగానే కూలిపోయింది

వచ్చే కేబినెట్‌లో ఎన్డీఎస్ఏపై చర్చించి చర్యలు

బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



## పాక్ పౌరుల జాబితా పంపండి

### అన్ని రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా ఆదేశం

### అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 25(నిఘా న్యూస్): ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం

..మిగతా 2లో


## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం



### హాజరైన విదేశీ ప్రతినిధులు

హైదరాబాద్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్): హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు

..మిగతా 2లో



## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

### ప్రధాని మోడీని కలిసిన సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ ఏప్రిల్ 25(నిఘా న్యూస్): పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకునే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటుందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల

..మిగతా 2లో

## లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం




2

## సరిహద్దుల్లో పాక్ సైన్యం కాల్పులు

### నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు

శ్రీనగర్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్): జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా

..మిగతా 2లో



## ఉగ్రవాద నిర్మూలనకు సంఘటిత పోరాటం

### శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్ గాంధీ

2

# కాళేశ్వరం నిర్మాణంలో డ్యాం సేఫ్టీ ఉల్లంఘన

మొదటి పేజీ తరువాయి...

సమీక్షించి, పలు దఫాలు సమావేశమై నివేదికను రూపొందించింది. రికార్డులు, డిజైన్లు అన్ని అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించింది. నమూనాలు, ఉపగ్రహ ఛాయాచిత్రాలు, వివిధ పరీక్షల ఫలితాలను విశ్లేషించి తగిన సిఫారసులు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌లో పగుళ్లు ఏర్పడి పియర్స్ దెబ్బతినడం, కుంగడం, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల్లో సీపేజ్, ఇతర సమస్యలపై కమిటీ అధ్యయనం చేసింది.

### అసంపూర్ణంగా భూకంప పరీక్షలు

ప్రాథమిక నివేదిక ఇచ్చిన కమిటీ 2024 వర్షాకాల సీజన్‌కు ముందు తాత్కాలిక భద్రతా చర్యలు చేపట్టాలని, సాంకేతిక పరీక్షలు చేయాలని సూచించింది. అయితే వాటిని పూర్తిగా, సమర్థవంతంగా అమలు చేయలేదని కమిటీ ఆక్షేపించింది. సాంకేతిక పరీక్షలు పూర్తి కాకముందే గ్రౌటింగ్ చేయడంతో నిర్దిష్ట కారణాల అంచనాకు ఆటంకం ఏర్పడిందని ఫాలో–అప్ డ్రిల్లింగ్ లేకపోవడంతో జీపీఆర్, ఈఆర్‌టీ, భూకంప పరీక్షలు అసంపూర్ణం అయ్యాయని వివరించింది.

### డిజైన్లు మార్చారు

ఆనకట్టల డిజైన్ మొదలు నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అడుగడుగునా లోపాలు, ఉల్లంఘనలు ఉన్నాయని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డిజైన్, హైడ్రాలిక్ నమూనాలు, గేట్ ఆపరేషన్‌లు సరిగా లేవని ఎనర్జీ డిసిపియేషన్, గేట్ సీట్ పొజిషనింగ్‌లో డిజైన్ లోపాలు ఉన్నాయని పేర్కొంది. మోడల్ స్టడీస్ సరిగ్గా జరగలేదని, హైడ్రాలిక్ – స్ట్రక్చరల్ డిజైన్ సరిపోలేదని తెలిపింది. కేంద్ర జలసంఘం పరిశీలనలో డీపీఆర్ ఉండగానే బ్యారేజీల నిర్మాణం ప్రారంభమైందని, ముందస్తు జియోటెక్నికల్ అధ్యయనాలు లేకుండా అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ ప్రాంతాలు, డిజైన్లను మార్చారని పేర్కొంది.
బ్యారేజీల నిర్మాణంలో నీటిపారుదల శాఖ ఉల్లంఘనలకు పాల్పడిందని తేల్చింది. ఆనకట్టల నిర్వహణ, మాన్యువల్‌లు సరిగ్గా లేకపోవడం వల్ల మొదటి ఏడాదిలోనే సమస్యలు తలెత్తాయని మరమ్మతులు సైతం వెంటనే చేపట్టలేదని నిపుణుల కమిటీ తెలిపింది. 2012 డ్యాం సేఫ్టీ చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టం చేసింది. బ్యారేజీలో నిర్వహణ లోపాలు సమస్యలు తెచ్చిపెట్టాయని, డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని పాటించకపోవడంతో మరింత పెరిగాయని కమిటీ అభిప్రాయపడింది.

మేడిగడ్డ బ్యారేజీలో పైపింగ్, నాణ్యత లేని సీకెంట్ ఫైల్ కటాఫ్‌ల కారణంగా ఏడో బ్లాక్ దెబ్బతినట్లు, అన్నారం, సుందిల్లలోనూ బలహీనమైన నిర్మాణం, సరిగ్గా లేని కటాఫ్ గోడల డిజైన్ వల్లే సమస్యలు తలెత్తినట్లు గుర్తించింది. సీకెంట్ ఫైల్ కటాఫ్స్‌లో నాణ్యత లేకపోవడమే పిల్లర్ కుంగడానికి కారణమన్న కమిటీ నాణ్యతా లోపం వల్లే ఎగువ, దిగువన కటాఫ్ సిస్టంలో వైఫల్యం జరిగిందని స్పష్టం చేసింది. బలహీనమైన ఆర్‌సీసీ, పీసీసీ ఫైల్స్, రాఫ్ట్ కనెక్షన్, నాణ్యత లేని నిర్మాణం కారణంగా ఇబ్బందులు వచ్చినట్లు పేర్కొంది. డిజైన్, నిర్మాణం సరిగా లేకపోవడం వల్లే సమస్యలు తలెత్తాయని తెలిపింది. అన్ని బ్యారేజీలకు కటాఫ్ వాల్ అంశాలు ఆందోళనకరంగా ఉన్నాయని,

### భద్రత కోసం సమష్టిగా చర్యలు

బ్యారేజీల్లోనీ ఇతర బ్లాక్‌లలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. మేడిగడ్డలోని అన్ని బ్లాక్‌లను పూర్తిస్థాయిలో పరీక్షించాలని తెలిపింది. మూడు ఆనకట్టల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం అవసరమన్న కమిటీ జియోటెక్నికల్, జియోఫిజికల్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ పరీక్షలు పక్కాగా చేయాలని పేర్కొంది. తక్షణ మరమ్మతులు చేపట్టాలని, మూడు బ్యారేజీలకు సమగ్ర పునర్నిర్మాణ డిజైన్ అవసరమని పేర్కొంది. దీర్ఘకాలిక భద్రత కోసం అన్ని విభాగాలు సమష్టిగా చర్యలు చేపట్టాలని నిపుణుల కమిటీ సూచించింది.
మేడిగడ్డ ఆనకట్ట ఏడో బ్లాక్ పియర్స్‌కు పగుళ్లు, కుంగిన నేపథ్యంలో ఆ నిర్మాణాలను గేట్ల ఆపరేషన్ కోసం ఉపయోగించరాదని కమిటీ సిఫార్సు చేసింది. పక్క బ్లాకులు దెబ్బతినకుండా ఏడో బ్లాకును తొలగించాలని లేదంటే స్థిరీకరించాలని తెలిపింది. దెబ్బతిన్న సీకెంట్ ఫైల్స్‌ను పునరుద్ధించడం లేదా గ్రౌటింగ్ చేయాలని సూచించింది. నాణ్యత కోసం డయాఫ్రమ్ వాల్ రకాన్ని ఎంచుకోవచ్చని పేర్కొంది.



నీటిని మళ్లించడం సురక్షితం కాదు, రాఫ్ట్ కింద ఉన్న గోతులను పూడ్చాలని, ఈ క్రమంలో బ్యారేజీ ఫౌండేషన్ దెబ్బతినకుండా మళ్లీ స్ట్రక్చరల్ అనాలిసిస్ చేయాలని తెలిపింది. ఏడో బ్లాక్ కోసం కొత్త నిర్మాణం, డెక్ స్లాబ్, ఎనర్జీ డిసిపియేషన్ ఆరేంజ్‌మెంట్ ప్రత్యేకంగా విశ్లేషించాలని పేర్కొంది. అన్నారం, సుందిల్ల బ్యారేజీలకు సైతం నష్టం జరిగినందున వాటి ద్వారా నీటిని మళ్లించడం సురక్షితం కాదని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.
భవిష్యత్తులో ప్రాజెక్టులకు సంబంధించి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైతం నిపుణుల కమిటీ నివేదికలో సూచించింది. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు, బ్యారేజీలు నిర్మించినప్పుడు జియో టెక్నికల్ పరీక్షలు సమగ్రంగా నిర్వహించాలని తెలిపింది. అన్ని కోణాల్లో, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని నమూనా అధ్యయనాలు, విశ్లేషణలు పక్కాగా జరగాలని ఖచ్చితమైన సమాచారంతో ప్రక్రియ చేపట్టాలని సూచించింది. ప్రాజెక్టు డిజైన్లు, డేటా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టు ప్లానింగ్, ఇన్వెస్టిగేషన్స్‌లో సీడీవో పాత్ర లేదని తెలిసిందని, అది సరికాదని వెల్లడించింది.

### క్వాలిటీ కంట్రోల్ ను బలోపేతం చేయాలి

నిర్మాణం జరుగుతు న్నప్పుడూ సీడీవో యూనిట్ సహా అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని తెలిపింది. పనుల గడువులను దృష్టిలో ఉంచుకొని ఆమోదించిన నిర్మాణ విధానం విషయంలో ఎట్టి పరిస్థితులను రాజీ పడరాదని పేర్కొంది. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడొద్దన్న నిపుణుల కమిటీ క్వాలిటీ కంట్రోల్ విభాగం పూర్తి స్వతంత్రంగా ఉండాలి తప్ప ఒకరి కింద పని చేస్తున్న విధానం సరికాదని స్పష్టం చేసింది. క్వాలిటీ కంట్రోల్ విభాగానికి తగిన సిబ్బందిని ఇచ్చి బలోపేతం చేయాలని సూచించింది.
ప్రాజెక్టు పనుల పురోగతి, నాణ్యత పరిశీలనకు థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ విధానం ఉండడం మంచిదని దాన్ని పరిశీలించాలని సూచించింది. ప్రతి ప్రాజెక్టుకు విధిగా నిర్వహణ మాన్యువల్స్ ఉండాలని వాటిని ఖచ్చితంగా పాటించేలా చూడాలని తెలిపింది. అన్ని రకాల మోడల్స్ చేసేలా ఇంజనీరింగ్ రీసెర్చ్ లాబరేటరీని బలోపేతం చేయాలని సిఫారసు చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలు డ్యాం సేఫ్టీ చట్టం కింద ఉన్నందున అందులోని నిబంధనలు పూర్తిగా అమలు అయ్యేలా చూడాలని తెలిపింది. అన్ని ప్రాజెక్టులకు సంబంధించి నిర్వహణ, నిఘా, తనిఖీ తదితరాలన్నీ పక్కాగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ సూచించింది.

## ఎవడయ్య జాగీరని...
# కాళేశ్వరం కట్టారు

**హైదరాబాద్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్):** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజ్కెన్ చేశారు, మీరే కట్టారు. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు.కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.



# పీవోకేను భారత్‌లో కలపాలి

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు సైతం ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పించారు.

### ఆ కుటుంబాలకు అండగా నిలబడతాం

ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచించారు. 140 కోట్ల మంది భారతీయులు పహల్గాం దాడిని ఖండించాలని ఏఐసీసీ పిలుపునిచ్చిందని, దేశ రక్షణ కోసం భారతీయులంతా ఏకమై రాజకీయాలు, పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఉగ్రవాదంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ఏర్పాటు చేసి అందరిని ఆహ్వానించినట్లు తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు సానుభూతి తెలపడమే కాకుండా, వారికి మనమంతా అండగా ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలబడతామని ఆయన ప్రకటించారు.

# హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఎంఐఎం గెలుపు

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థి గౌతమ్‌రావుకు 25 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికలో భాజపా, ఎంఐఎం మాత్రమే పోటీ చేశాయి. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి 22 ఏళ్ల తర్వాత ఎన్నిక జరిగింది. భాజపా అనూహ్యంగా అభ్యర్థిని బరిలో దింపడంతో ఈ ఎన్నిక చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 23న ఎన్నిక జరిగింది. ఇక్కడ మొత్తం 112 మంది ఓటర్లు ఉన్నారు. అత్యధిక ఓట్లు ఎంఐఎంకు ఉండగా తర్వాత స్థానంలో భాజపా ఉంది. ఎంఐఎంకు 49 ఓట్లుండగా ఇతర పార్టీల మద్దతు లభించింది. మొత్తం ఓటర్లలో 81 మంది కార్పొరేటర్లు కాగా, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో 9 మంది ఎంపీలు, 15 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంఐఎం, భారాసలకు ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు 9 చొప్పున ఉండగా కాంగ్రెస్‌కు ఏడు భాజపాకు ఆరు ఉన్నాయి.

# పాకిస్తానీలు దేశం విడిచి వెళ్లాలి

మొదటి పేజీ తరువాయి...

చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అమెరికా కోసమే ఉగ్రవాదులను పెంచి శిక్షణ కల్పించాం

మొదటి పేజీ తరువాయి...

ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు– బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.



# సరిహద్దుల్లో పాక్ సైన్యం కాల్పులు

మొదటి పేజీ తరువాయి...

బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్‌ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టుగా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది. మంగళవారం పహల్గామ్ ఉగ్ర దాడిలో దాదాపు 26 మంది చనిపోగా పదుల కొద్దీ గాయాలు పాలయ్యారు. ఇక మృతదేహాలను ఆయా ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ దాడిలో 5–6 ఉగ్రవాదులు పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఈ ముష్కరులకు స్థానికులు కూడలాల్ చేసినట్లు– వార్తలు వినిపిస్తున్నాయి.



## ఉగ్రవాద నిర్మూలనకు
# సంఘటిత పోరాటం
### శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్ గాంధీ

**శ్రీనగర్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్):** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేక పోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## కేంద్ర నిర్ణయానికి
# సంపూర్ణ మద్దతు

మొదటి పేజీ తరువాయి...

రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటును అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు– కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

## లష్కరే టాప్ కమాండర్
# అల్తాఫ్ లిల్లీ హతం

**శ్రీనగర్ ఏప్రిల్ 25(నిఘా న్యూస్):** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆర్మీ–పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు బెట్టాయి.

## ఇస్రో శాస్త్రవేత్త
# కస్తూరి రంగన్ మృతి

మొదటి పేజీ తరువాయి...

భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు– (1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

మొదటి పేజీ తరువాయి...

కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి, వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటుందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు– మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# అధికార లాంచనాలతో.. చంద్రమౌళి అంత్యక్రియలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో విశాఖకు చెందిన చంద్రమౌళి మృతి చెందారు. శుక్రవారం చంద్రమౌళి పార్థివదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించేందుకు తీసుకెళ్తుండగా ఆయన కుమార్తె తీవ్రంగా రోదించింది. బంధువులు స్నేహితులు కన్నీరు పెట్టుకున్నారు. చంద్రమౌళి అంతిమయాత్రలో మంత్రులు బాల వీరాంజనేయ స్వామి సత్య కుమార్ యాదవ్, అనిత, సీఎం రమేష్ ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.

# 60 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు భూమి పూజ



**పుల్లంపేట, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పుల్లంపేట మండలం రెడ్డి పల్లి గ్రామంలో రూ.60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డుకు రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ భూమి పూజ నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కరించిన ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కూటమి నేతలు, నాయకులు పాల్గొని నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముక్కా రూపానంద రెడ్డి ప్రతి గ్రామ అభివృద్ధి మా ప్రథమ లక్ష్యం. పల్లె పల్లెకి రోడ్డు, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. ప్రతి కుటుంబానికి మంచి జరిగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# ప్రజా సమస్యలపై దరఖాస్తులు స్వీకరించిన టిడిపి



**రైల్వే కోడూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కోడూరు మండలంలోని రాఘవరాజుపురం టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల సేవే తన ధ్యేయమని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నూతన మార్గాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ సభ పోస్టర్ విడుదల



**చిలుకానగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** వరంగల్ ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తారీకు జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ ఏర్పాట్లలో భాగంగా పిస్తా హౌస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నూతన జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రైతు సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, అశోక్ చారి, శ్రీశైలం, శ్యామ్ బాలు, జిల్లాల ప్రవీణ్, రవి వర్మ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో మలేరియా దినోత్సవ ర్యాలీ

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఉమా గౌరీ




**ఉప్పల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేడ్చల్, మల్కాజగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరల్డ్ మలేరియా డే,-2025 కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ ముఖ్య అతిథిగా హాజరై జండా ఊపి ర్యాలీని ప్రారంభిచారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మలేరియా ఎలా వస్తుందో అవగాహన కలిగి ఉండాలని దోమలు వ్యాపించ కుండా చర్యలు తీసుకోవాలని అందుకు ప్రతి ఒక్క ఆశ కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్ వి డి సి పి డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్ డాక్టర్ వై.శ్రీదేవి మాట్లాడుతూ దోమలు పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అందుకోసం ప్రతి రోజూ నిలవ ఉన్న నీటిని శుభ్రం చేసుకోవాలని కూలర్ లలో,నీటి తొట్టిలో, కొబ్బరి చిప్పలలో, ఇతర వాటిల్లో నీరు నిలువ ఉండ కుండా చూడాలని వీటిపై అవగాహన కల్పించ వలసిన గురుతర భాధ్యత ఆశలపై ఆరోగ్య సిబ్బందిపై ఉందని అన్నారు. అందరూ కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేస్తే 2030 వరకు మలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజగిరి డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శోభ రాణి, కీసర డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సత్యవతి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకళ, డాక్టర్ గీత, డాక్టర్ మల్లీశ్వరి,డాక్టర్ కౌశిక్, ఏవో.డాక్టర్ వినోద్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షొసిల్యారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహేష్ గౌడ్, పి హెచ్ ఎన్ కరుణాదేవి, హెల్త్ సూపర్వైజర్ భోగ ప్రకాష్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 4బీర్ల అయిలన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

### జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఉన్నందున బిసి సామాజిక వర్గం నుండి పశుసంవర్ధక శాఖ మంత్రిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ మీడియాతో మాట్లాడుతూ బీర్ల అయిలన్న సర్పంచ్ స్థాయి నుండి అంచలంచలుగా ప్రజా సేవకంకితమై ప్రజల ఆదరాభిమానాలు పొంది స్వతహాగా, స్వయం కృషితో ఎదిగిన నాయకుడన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి నుండి మండల స్థాయి, నియోజకవర్గంలోని ఆలేరు నియోజకవర్గం ప్రజల ఆదరాభిమానాలు అందుకని అత్యధిక మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ నిజాయితీ గల కార్యకర్త అన్నారు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకున్నా , సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చి సేవ చేయాలనే ధృఢ సంకల్పముతో బీర్ల ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ క్రమ శిక్షణకు కట్టుబడి, కష్ట కాలంలో పార్టీకి మంచి పేరు తెచ్చిన నాయకుడన్నారు. యువ నాయకుడుగా, విద్యావంతుడుగా అహర్నిశలు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సాదకబాదకాలు తెలుసుకుంటూ ప్రజాసేవకే అంకితమైన బీర్ల అయిలన్నకు బీసీ కోటాలో మంత్రి పదవి ఇస్తే రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేగలడన్నారు. కావున తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల సామాజిక వర్గం, నీతి నిజాయితీకి మంచి పేరున్న సామాజిక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కోరారు.

# కుమ్మరి కులస్తుల వైకుంఠధామం పనులు పూర్తి

### త్వరలో అందుబాటులోకి తెస్తాం: బన్నాల



**చిలుకానగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి కులస్తుల వైకుంఠధామంలో అన్ని హంగులతో పనులు పూర్తి చేశామని అతి త్వరలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వైకుంఠ దామాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ బన్నాల గీత తెలిపారు. శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు డి.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ.రాధిక లతో కలిసి కుమ్మరి కులస్తుల వైకుంఠధామం పనులను ఆమె పరిశీలించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వైకుంఠధామాన్ని ప్రారంభిస్తామని గత 30,40 సంవత్సరాల నుంచి కుమ్మరి కులస్తుల ప్రత్యేక వైకుంఠధామం కల ఒక కలగా మిగిలిపోయిందని అన్నారు. అనంతరం కుమ్మరి కులస్తుల కుల సంఘం నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కుమ్మరి కులస్తులకు ప్రత్యేకమైన వైకుంఠధామం లేక ఎన్నో అవస్థలు పడ్డామని ఎంతో మంది నాయకులకు మొర పెట్టుకున్న వారి పదవీ కాలం పూర్తి చేసుకున్నారు కానీ కుమ్మరి కులస్తులకు ప్రత్యేక వైకుంఠధామం ఏర్పాటు చేయలేదని వాపోయారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల కుమ్మరి కులస్తుల సంఘం నాయకులు అడిగిన వెంటనే ప్రత్యేకమైన వైకుంఠధామాన్ని అతి స్వల్ప సమయంలో ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కుమ్మరి కులస్తులు కార్పొరేటర్ గీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీ.ఈ. వినీల్ గౌడ్ , ఏ. ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్ బుద్ధం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, కుమ్మరి సంఘం నాయకులు గుమ్మడిల్లి మల్లేష్, గుమ్మిడేల్లి యాదయ్య, గుమ్ముడేల్లి మహేష్, పెంటయ్య, భాస్కర్, అశోక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిపై రైల్వే కోడూరులో జనసేన నిరసన



**రైల్వేకోడూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి ఘటనలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై జనసేన తీవ్ర ఆందోళన వ్యక్తపరిచింది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ మృతులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. ఈ ఘటన పై నిరసన తెలియజేస్తు జనసేన పార్టీ తరపున మూడు రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలంటూ నాయకులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మానవహారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని నిరసించాలంటూ ఆదేశించారు. ఈ ఆహ్వానానికి స్పందనగా రైల్వే కోడూరు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో భారీ స్థాయిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ దేశ భద్రతకు ముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలి. అమాయకులపై దాడి చేయడం అమానుష చర్య. ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ తరపున మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, జనసేన నాయుకులు, కార్యకర్తలు పాల్కొన్నారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



**ఇల్లందు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. బెట్టింగ్, గంజా రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు సొంత భవనం

### నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్‌కు సొంత భవనం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఉప్పల్ మెయిన్ రోడ్డులో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్‌కు కార్పొరేటర్ రజితా రెడ్డి సుమారు 400 గజాల స్థలాన్ని కేటాయించారు. ఇదే కాకుండా క్లబ్‌లో మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లకు రూ.20 లక్షల నిధులను కూడా మంజూరు చేయించారు. సీనియర్ సిటిజన్స్ క్లబ్ భవన నిర్మాణ పనులను శుక్రవారం రజితా రెడ్డి, క్లబ్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, వాకిటి బుచ్చి రెడ్డి, మేకల రామ్ రెడ్డి, సల్ల మల్ల రెడ్డి,మేకల వెంకట్ రెడ్డి, మనోహర్, నారాయణ,పాపి రెడ్డి, షమీర్పేట్ యదిరెడ్డి, వెంకటేశం, సత్యనారాయణ, లింగా రెడ్డి,లాలాపేట నర్సింహ రెడ్డి, వర్కాల రామ్ రెడ్డి, బిస్ ఎన్ ఎల్ ప్రభాకర్,మందుముల అంజి రెడ్డి,కోటేశ్వర్ రావు, కుమారస్వామి లింగంపల్లిరామకృష్ణ, తెల్కల మోహన్ రెడ్డి, తిక్క ప్రకాష్, ఈగ శంకర్ ముదిరాజ్,తుమ్మల దేవి రెడ్డి, వెంకటేష్ గుప్తా, రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అలుగుల అనిల్ కుమార్,జనగాం రామకృష్ణ,విజయ్ కుమార్ గుప్తా, కుషంగుల్ల సతీష్ ముదిరాజ్, రాముజు సత్యనారాయణ, బోడిగ మల్లేష్ గౌడ్,లఖన్, మమత, రాణీ, శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఉగ్ర దాడులకు నిరసనగా కాగడాల ర్యాలీ






**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మియాపూర్ డివిజన్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర గౌడ్, ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు,అధ్యక్షులతో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ ఉగ్రవాదుల చర్యను ఖండించారు.

# ఉత్తమ సహాయకురాలిగా చిన్నోళ్ళ జయశీల

### చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో అవార్డు అందజేత




**మాసాయిపేట్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్ర నిర్వాహణ క్రమంలో చిన్న పిల్లలను విద్యాపరంగా ఇతరత్రా పనుల విషయంలో ప్రతిభను కనపరిచిన జయశీలకు ప్రభుత్వం ఉత్తమ సేవ సహాయకు రాలిగా అవార్డు మెమొంటోను అందజేశారు. చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ సహాయకురాలిగా చిన్నోళ్ల అధికారుల చేతుల మీదుగా మెమొంటోను అందుకున్నారు. ఇందులో వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

# ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలి




**అంబర్ పేట, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో అమాయక పర్యాటకులపై తూటాల వర్షం కురిపించి వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులపై కఠినంగా వ్యవహరించాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం అంబర్ పేట డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పటేల్ నగర్ చౌరస్తా శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్ లు పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందువులు,ముస్లింలు, క్రైస్తవులు అన్నదమ్ములే వలే నివసిస్తున్న భారతదేశంలో అలజడి సృష్టించాలని భావిస్తున్న ఉగ్రవాదులను కూకటి వేళ్ళతో పెకిలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,ముస్లిం మత పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దంపతులు




**ఉప్పల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకులు వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఉప్పల్ కార్పోరేటర్ రజిత రెడ్డి దంపతులు అభినందించారు. ఉప్పల్ శాంతినగర్ బస్టాప్ లో కాంగ్రెస్ నాయకుడు ఈగ రాజేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రజిత రెడ్డి దంపతులు ప్రారంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ఈగ రాజేష్ ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఉప్పల్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లిరామకృష్ణ ,తెల్కల మోహన్ రెడ్డి ,తిక్క ప్రకాష్,ఈగ శంకర్ ముదిరాజ్,తుమ్మల దేవి రెడ్డి,వెంకటేష్ గుప్తా,రాజేందర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,అలుగుల అనిల్ కుమార్,జనగాం రామకృష్ణ,విజయ్ కుమార్ గుప్తా,కుషంగుల్ల సతీష్ ముదిరాజ్, రాముజు సత్యనారాయణ,బోడిగా మల్లేష్ గౌడ్,లఖన్,మమత, రాణీ, శ్రీనివాస్, మోహన్, పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**అంబర్ పేట, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** తుప్పుపట్టిన స్తంభాన్ని మార్చడం, ఇంటర్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం, రాజధాని పనుల కోసం ఈనెల 26వ తేదీన కొన్ని ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం ఉంటుందని సిబిడి ఏడిఈ జి.నాగేశ్వరావు ఉపరాటంలో తెలిపారు. తిలక్‌నగర్ ఫీడర్‌పై తుప్పుపట్టిన వంపు స్తంభం మరమ్మత్తుల కారణంగా ఉదయం 8:30 నుండి 10:00 గంటల వరకు తిలక్‌నగర్ ప్రధాన రహదారి, గోల్నాక సరౌండింగ్ ఏరియాలో కరెంటు సరిపడా ఉండదని తెలిపారు. 11 కెవి 6 నంబర్ ఫీడర్ (33/11 కేవీ అంబర్‌పేట్ ఎస్ ఎస్) ఉదయం 8 నుండి ఉదయం 8-30 గంటల వరకు గోల్నాక చర్చి, అశోక్ నగర్, తిలక్‌నగర్, 6 నంబర్ కూరగాయల మార్కెట్ చుట్టుపక్కల ప్రాంతాలకు కరెంట్ సరఫరా ఉండదన్నారు. 11 కె.వి బౌద్ధ నగర్ ఫీడర్ (33/11 కేవీ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎస్ ఎస్ ) ఉదయం 9-30 నుండి ఉదయం 10 గంటల వరకు కౌసర్ మసీదు, బిజెపి ఆఫీస్ లేన్, వారసిగూడ, మోర్ సూపర్ మార్కెట్, బౌద్ధ నగర్, చుట్టుపక్కల ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11 కేవీ బసంత్ కాలనీ ఫీడర్ (33/11 కేవీ విట్టల్వాడి ఎస్ ఎస్) ఉదయం 9-30 నుండి ఉదయం 10-00 గంటల వరకు బసంత్ కాలనీ, లింగం పల్లి, వైశ్య హాస్టల్, జైన్ మందిర్, కాచిగూడ క్రాస్ రోడ్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడిఈ తెలిపారు.

## అనలాగ్ ఐఏఎస్ అకాడమీకి ర్యాంకుల పంట



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఇటీవల ప్రకటించిన సివిల్స్ ఫలితాలలో అనలాగ్ ఐఏఎస్ కోచింగ్ అకాడమీ 90 పైగా ఆల్ ఇండియా ర్యాంక్స్ సాధించినట్లు అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట వెల్లడించారు. శుక్రవారం ఇందిరా పార్క్ చౌరస్తాలోని అనలాగ్ ఐఏఎస్ అకాడమీలో ఆల్ ఇండియా 5వ ర్యాంక్ సాధించిన ఆకాష్ గార్గ్ ను ఘనంగా సన్మానించారు. సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట మాట్లాడుతూ ఆల్ ఇండియా 14వ ర్యాంక్ అభిషేక్ వశిష్ట, 21వ ర్యాంక్ దివ్యాంక్ గుప్తా, ఆల్ ఇండియా 31వ ర్యాంక్ శ్రేయ త్యాగి, 41వ ర్యాంక్ సచిన్ బసవరాజ్ గుంటూరు తోపాటు 90 మంది విద్యార్థులకు పైగా ఆల్ ఇండియా ర్యాంకులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు దక్షిణ భారతదేశంలోనే అత్యధిక ర్యాంకులు సాధించిన ఐఏఎస్ అకడమిగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వ్యూహాలు మెయిన్స్ ,ప్రిలిమ్స్ కోసం రూపొందించిన సమగ్ర ప్రాక్టీస్ పద్ధతులు, ప్రతి అంశం కవర్ అయ్యే విధంగా సిద్ధం చేసిన స్టడీ మెటీరియల్స్, వ్యూహాలు, ప్రిలిమ్స్ మెయిన్స్ కోసం రూపొందించిన సమగ్ర ప్రాక్టీస్ పద్ధతులు , ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా కౌన్సిలింగ్ మెంటర్షిప్ వంటి అంశాలు ఈ విజయానికి దోహదంచేసినట్లు ఆయన వెల్లడించారు.

## ఇల్లందుల పాడులో విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు



**మధిర, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధి ఇల్లందులపాడు ప్రైమరీ స్కూల్ సమీపంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం శుక్రవారం ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఎస్.మైథిలి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లెందులపాడు గ్రామంలో ఒక ట్రాన్స్ ఫారంపై ఓవర్ లోడ్ రావడంతో పలురకాల విద్యుత్ సమస్యలు ఏర్పడ్డాయని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో వారు వెంటనే ఈ ప్రాంతంలో కొత్త విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో నూతన ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసినట్లు ఏఈ ఎస్.మైథిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,పి.కృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి క్యాన్సర్ కు మెరుగైన శస్త్ర చికిత్స

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మోదిని




**హైదరాబాద్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఒక వ్యాధిని మెరుగైన చికిత్స చేయడానికి అవయవాలను, కణజాలలను తొలగించడానికి లేదా మార్పిడి చేయడానికి, మరమ్మత్తులు చేయడానికే శస్త్ర చికిత్స అంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్, కంటి ప్లాస్టిక్ సర్జరీ విభాగపు, కంటి క్యాన్సర్ వైద్య, శస్త్ర చికిత్స విభాగపు అధికారిణి డాక్టర్ మోదిని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని మెహేంది పట్నంలోని సరోజినీ దేవి ప్రధాన కంటి ఆసుపత్రిలో కంటి ప్లాస్టిక్ సర్జరీ చేయడం. కంటి క్యాన్సర్ వైద్య విభాగంలో కంటికి సంబంధించిన క్యాన్సర్ బాధితులకు వైద్య సేవలు అందించడంతోపాటు, అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు. సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో ఏడు ప్రత్యేకమైన (సూపర్ స్పెషాలిటీ) వైద్య విభాగాలు ప్రత్యేక వైద్య నిపుణులతో కొనసాగుతున్నాయని వివరించారు. కంటిరెప్పల అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, ప్రమాదవశాత్తు దెబ్బ తగిలి కంటిరెప్పలు తెగిపోయిన వారికి కంటి క్యాన్సర్ సమస్యలు ఉన్నవారికి వైద్య సేవలతో పాటు శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. కంటి గ్రుడ్డు వెనుక భాగంలో గడ్డలు ఉంటే శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరుగుతుందన్నారు. రోజుకు 40 నుండి 50 మంది చొప్పున వారానికి 300 మంది ఓపి విభాగంలో వైద్య సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. వారానికి 30 మందికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. దేశం నలుమూలల నుండి ప్రజలు సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి సందర్శించి వైద్య సేవలు పొందడం సంతోషకరమైన విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో అయితే రూపాయలు లక్ష పైబడి వసూలు చేస్తారని వివరించారు. కావున కంటికి అనారోగ్య సమస్యలు ఏర్పడిన ప్రజలు సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పహల్గామ్ దాడులను ఖండించిన ముస్లిం సంఘాలు




**ఇల్లందు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఈనెల 22 న జమ్మూ కాశ్మీర్ పహల్గ మ్ లో జరిగినటువంటి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ కాసేపు మౌనం పాటించి అమరవీరుల మీద దాడి చేసిన ఉగ్రవాదులను వెంటనే కఠినంగా శిక్షించాలని టెర్రరిజం డౌన్ డౌన్ అంటూ హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ ఇల్లందు పట్టణంలోని అన్ని మసీదుల నుండి ముస్లిం సోదరులందరూ కలిసి ఆమ్ బజార్లో ఉన్నటువంటి జామే మసీద్ నుండి జగదాంబ సెంటర్ పాత బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు,ఉగ్రవాద దాడిలో అమరులైనటువంటి కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేసిన ఇల్లందు పట్టణ ముస్లిం సోదరులు, కాంగ్రెస్,బిఆర్ఎస్ సిపిఐ, సిపిఎం పార్టీల రాజకీయ ముస్లిం నాయకులు, ఇల్లందు పట్టణ హిందూ, క్రైస్తవ మత పెద్దలు కలిసి ఈ ఉగ్రవాద దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని కోరారు. భారతదేశంలో హిందూ ముస్లిం అంటూ తేడా లేకుండా ఎన్నో దశాబ్దాల నుండి కలిసిమెలిసి ఉంటున్న క్రమంలో ఈ దాడి చేయడము సరికాదని ఖబర్దార్ టెర్రరిస్ట్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నటికీ ఎప్పటికీ హిందూ ముస్లింల ఐక్యతను వేరు చేయడము ఎవరి తరం కాదని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ, క్రైస్తవ మత పెద్దలు ఇల్లందు పట్టణ కాంగ్రెస్,బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం పార్టీల రాజకీయ ముస్లిం నాయకులు, పట్టణ ముస్లిం యువకులు పాల్గొన్నారు.

# ఆటోమోటివ్ పరిశోధన కోసం గీతంలో ప్రయోగశాల



**పటాన్ చెరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) అత్యాధునిక అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) ప్రయోగశాలను నెలకొల్పింది. డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి దార్శనిక నాయకత్వంలో ఈ ఆధునిక సౌకర్యాన్ని సమకూర్చుకున్నారు. ఏడీఏఎస్ ల్యాబ్ లో 77 గిగాహెడ్జ్ రాడార్ వ్యవస్థతో సహా అధునాతన స్వల్ప శ్రేణి రాడార్లు, స్వయంప్రతిపత్తి, సెమీ-అటానమస్ వాహన సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న రంగంలో పరిశోధన, ప్రయోగాలకు మద్దతు ఇచ్చే వివిధ మాడ్యూళ్లు ఉన్నాయి. శుక్రవారం ఈ రాడార్ ను ఉపయోగించి అధ్యాపకులు బహిరంగ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇది వివిధ రకాల ఆటోమోటివ్ లక్ష్యాలను సంగ్రహించి, డేటా సేకరించగా, దానిని బోధన, పరిశోధన రెండింటిలోనూ వినియోగించుకోనున్నారు. ఈ ప్రయోగశాల అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలో చురుకుగా పాల్గొనడానికి, పరిశోధనా పత్రాలను ప్రచురించడానికి తోడ్పడనుంది. అంతేగాక, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆర్థిక సౌజన్యంతో కూడిన పరిశోధన, కన్సల్టెన్సీ ప్రాజెక్టులను కొనసాగించడానికి గణనీయమైన అవకాశాలను కల్పిస్తుంది. ఈఈసీఈ విభాగంతో పాటు, ఆటోమోటివ్ ఆవిష్కరణ కోసం కృత్రిమ మేధస్సు, లోతైన అభ్యాస పద్ధతులను వర్తింపజేయడానికి వాస్తవ ప్రపంచ డేటాను అందించడం ద్వారా ఇది కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ కొత్త ఏడీఏఎస్ ప్రయోగశాలతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉన్నత విద్యను అందించడంలో, ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ సహకారాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నారు.

# మానవ అక్రమ రవాణా నివారణపై శిక్షణ


### ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ అంబర్ సింగ్



**ఉప్పల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత అని ఆల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీఓ స్వాతి, ఉప్పల్ సూపర్వైజర్ వెంకటరమణ, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్ అన్నారు. మానవ అక్రమ రవాణా శిక్షణ కార్యక్రమాన్ని సిపిడిఓ స్వాతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చునని సూచించారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అల్వాల్ ప్రాజెక్ట్ లోని ఉప్పల్ మండల లోని ఉప్పల్ మున్సిపాలిటీ సమావేశం హాల్లో లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. ఆదిలోనే దీన్ని అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు, ముక్యంగా పేద మధ్య తరగతి వారు, ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహనా పెంచుకొని అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని మహిళలకు, అమ్మాయిలకు అక్రమ రవాణాపై అవగాహనా కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది మానవతా దృక్పతం తో చేయాలనీ, దీని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింప బడతారని అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అంబర్ సింగ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాలనుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 29,500 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్, సంబంధిత ఐసిడిఎస్, డిఆర్డిఏ, పోలీస్, జ్యూడిషల్, ఎడ్యుకేషన్,డిపార్ట్మెంట్ల ల సహకారంతో పని చేయడం జరుగుతుంది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో అన్ని ప్రాజెక్ట్ ల పరిధి లోని అంగన్వాడీ టీచర్స్ కి శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను నిరహించేలా చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజ్వల ప్రతినిధులు ట్రైనింగ్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్, మిథాలీ రాజ్, చిన్న కేశవులు అల్వాల్ ప్రాజెక్ట్ నుండి సూపర్వైజర్ లు వెంకటరమణ, జయశీల, అల్వాల్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీల

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**మద్దూర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రోజు నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ పోలీసులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల వివరాల నమోదు ప్రారంభం




**వలిగొండ, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధ మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ మృతులకు నివాళు లర్పించిన టిఆర్ఎస్ నేతలు



**అంబర్ పేట, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది అమరులకు శుక్రవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను ఎన్ కౌంటర్ చేసి పగ తీర్చుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి, భద్రత దళాలకు విజ్ఞప్తి చేశారు. అలాగే త్వరలో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, నర్సింగ్ యాదవ్, మల్లేష్ గౌడ్, శివరామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పహల్గాం దాడులపై బాలాపూర్ లో నిరసన




**బాలాపూర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహిల్గాంలో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూ పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామస్తులు గ్రామంలోనీ వేణుగోపాల స్వామి ఆలయం నుండి గణేష్ చౌక్ వరకు పార్టీలకతీతంగా అందరూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన పహల్గావ్ లో ఉగ్రవాదులు జరిపిన హత్యాకాండతో భయానక వాతావరణం నెలకొందని ఈ దాడులకు పాల్పడిన ఉగ్రవాద శక్తులను కూకటివేళ్లతో ఎరివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భారతదేశానికి తలమానికంగా నిలిచే కాశ్మీర్లో రక్తపాతం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. దేశాన్ని విడదీసే ఉగ్రకుట్రలకు తలవంచే ప్రసక్తే లేదని, ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలని కోరారు. ఈ సందర్భంగా అమాయకుల ప్రాణాలు బలిగొన్న దాడిని ఖండిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భద్రత బలగాల పోరాటానికి అఖండ భారత్ అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, బిజెపి కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి, వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, తిమ్మని గిరీష్, బాలాపూర్ నాయకులు అంజా బాలరాజ్ ఎక్కే శ్రీనివాస్, కృష్ణంరాజు గౌడ్, నరేందర్, నాగేష్, కొండల్, శివకుమార్, అరవింద్, యాదగిరి, నరేష్, సందీప్, చందు, ఇతర గ్రామస్తుల పాల్గొన్నారు.

## తూప్రాన్ లో భారీ వర్షం

### రోడ్లపై ఆరబెట్టిన వడ్లు చిందర వందర



**తూప్రాన్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో రోడ్లపైన ఆరబెట్టిన వడ్లు చెల్లా చెదరయ్యాయి, ఈ పరిస్థితుల్లో రైతులకు ఎటు పాలుపోక దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కుబిక్కు మంటూ చూడడమే తప్ప చేసిందేమీ లేక ఉండిపోవడం జరిగింది, అకాల వర్షం కారణంగాపండించినపంటవాన బీభత్సానికి కొట్టుకుపోవడంతో రైతులకు భారీ నష్టం వాటిల్లడంతో లబో దిబో మంటున్నారు.

## ప్రణాళికా బద్ధంగా పటాన్ చెరు అభివృద్ధి

### ఐదు కోట్ల 40 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ ను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్, సీతారామయ్య కాలనీ, గోకుల్ నగర్, తదితర కాలనీలలో ఐదు కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, పార్కులు, అంతర్గత మరుగు నీటి కాలువలు, విధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితోపాటు మరో రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** వరంగల్లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జల్పల్లి మున్సిపాలిటీ టిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ అఫ్జల్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ వరంగల్లో నిర్వహించే ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని పేర్కొన్నారు.-

## పొడి చెత్తను రీ యూస్ చేయాలి

### తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేయాలి




**బాలాపూర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రతి ఇంటినుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తలుగా వేరుచేసి పొడి చెత్తను రీ సైకిల్ చేసి రీ యూస్, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేసి మొక్కలకు సేంద్రీయ ఎరువులుగా ఉపయోగించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పుష్పాల సరస్వతి తెలిపారు. శుక్రవారం సీడీఎంఏ ఆదేశాల మేరకు చేపట్టిన వన్ డే వన్ థీమ్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ కంపోస్టింగ్ ఫెసిలిటీ, డీ ఆర్ సీ సీ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, జవాన్లు పాల్గొన్నారు.
వరంగల్ సభను విజయవంతం చేద్దాం పదండి

## రామంతపూర్ బిఆర్ఎస్ నేతల పిలుపు



**రామంతాపూర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని రామంత పూర్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం రామంతపూర్ లోని యాదవ్ సంఘంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ను నాయకుని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అన్నారు. 27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా డివిజన్ లో గులాబీ జెండా ఎగరేయాలని నాయకులు సూచించారు. రేవంత్ రెడ్డి పాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. డివిజన్ వ్యాప్తంగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, సర్వ బాబు యాదవ్, బోసాని పవన్ కుమార్ ,మేర సతీష్, ముస్తాక్, దయాకర్ రెడ్డి, జహగీర్, కిట్టు, గణేష్ యాదవ్ ,చాంద్ పాషా, సంపత్, మోహన్ ముదిరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఐటిడిఏ, పిఓ

**చింతూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** చింతూరు ఐటీడీఏ, ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్, ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఐ టి డి ఎ నుండి చింతూరు మెయిన్ సెంటర్ వరకు కొనసాగినది. ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజమే ప్రపంచ మలేరియా దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమ తెరలు వాడాలని, ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వలు లేకుండా చూడాలని, ప్రతీ శుక్రవారం డ్రై డే ని పాటించాలని కోరారు. చింతూరు డివిజన్ లో మలేరియా కేసుల నమోదు గత సంవత్సరం 2023లో 591 కేసులు, 2024 లో 382 కేసులు ఈ సంవత్సరం 2025 ఏప్రిల్ 20 వరకు 170 కేసులు నమోదయినవని తెలిపారు. ఈ మలేరియా కేసుల నియంత్రణ చర్యలలో భాగంగా మొదటి విడత దోమల మందు పిచికారీ కార్యక్రమం ఏప్రిల్ 15 వ తేదీ నుండి జూన్ 15 వరకు ఉంటుందని, ఈ సంవత్సరం మలేరియా తీవ్రత అధికంగా ఉన్న 192 గ్రామాలను గుర్తించి దోమల మందు పిచికారీ కార్యక్రమం అమలు చేయాలని తెలియచేసినారు. దోమల మందు పిచికారీ ఏప్రిల్ 15 వ తేదీ నుండి నేటి వరకు 44 గ్రామాలలో పిచికారీ చేయడం జరిగినది. కావున ప్రజలందరూ తప్పకుండా దోమల మందు పిచికారీ ప్రతీ ఇంట్లో ప్రతీ గది లోపల చేయించు కోవాలని మన



ప్రాంతంలో దోమలు పుట్టకుండా, కుట్ట కుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ ర్యాలీలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ పుల్లయ్య , తులసిపాక వైద్యాధికారి డాక్టర్.నిఖిల్, ఐసిడిఎస్ సూపెర్వైజర్స్, ఎ యన్ యం, హెల్త్ అసిస్టెంట్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యం

### మలేరియా నివారణ అధికారి డాక్టర్.రవీందర్ యాదవ్

**వికారాబాద్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకుని కొడంగల్ పట్టణ కేంద్రంలో అంగడి రాయిచూర్ డాక్టర్ బుస్రా ఫాతిమా, కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్ పకీరప్ప ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కొడంగల్ సామాజిక ఆసుపత్రి నుండి ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు వ్యాధి, మెదడువాపు వ్యాధి, తదితర వ్యాధులు సంక్రమిస్తాయని గుర్తు చేశారు. దోమ కాటుకు గురికాకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా దోమ పుట్టకుండా తదితర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానంగా నీరు




నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యమవుతుందని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయక మలేరియా అధికారి సత్యం వికారాబాద్, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.డి.రఫీ, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షకులు సుశీల, నర్సింగ్ విద్యార్థినిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ లో ఒమేగా, మెగా కళాశాల విద్యార్థుల ప్రతిభ




**హైదరాబాద్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఇటీవల ప్రకటించిన జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపులలో అగ్ర భాగాన నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాలల వైస్ చైర్ పర్సన్ కసిరెడ్డి మాలతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వేల మంది విద్యార్థులు కలిగి ఉన్న కార్పొరేట్ కళాశాలల కంటే, తక్కువ మంది విద్యార్థులతో కూడిన మెగా, ఒమేగా కళాశాల విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు బి.చరని రెడ్డి (466), వి.కౌశిక (466) మార్కులను సాధించి రాష్ట్రస్థాయి నాలుగవ స్థానం సాధించారు. బైపిసి మొదటి సంవత్సరంలో 440 మార్కులకు కె.ఆలియా తాస్నిం (433), టి.వజ్రేశ్వరి (433) మార్పులు సాధించి ఐదవ స్థానమును, ఎంఈసి విభాగంలో 500 మార్కులకు మహిమ ప్రియ 492 మార్కులతో రాష్ట్రస్థాయి మూడవ స్థానం, సిఈసీ విభాగంలో ప్రియాంక చౌదరి రాష్ట్రస్థాయి మూడవ స్థానం సాధించారు. అదేవిధంగా రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కొమ్మి వెంకట సాయి దేవాన్ష్ 991 మార్కులు, బైపిసి లో కే.మేదశ్రీ 986 మార్కులు, ఎంఇసి విభాగంలో ఎం.సుప్రియ 964 మార్కులు సీఈసీ విభాగంలో ఎం.మనిషా చౌదరి 984 మార్కులతో రాష్ట్రస్థాయిలోనే మొదటి ఐదు స్థానాలను సాధించడం జరిగింది. చాలామంది విద్యార్థులు మంచి మార్కులతో అత్యధిక ఉత్తీర్ణ శాతాన్ని కనబరిచారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడానికి కారణమైన లెక్చరర్స్ కు కళాశాలల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నన్నూరి సీతారాం రెడ్డి, వివిధకళాశాలలప్రిన్సిపాల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

### మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చుక్కల సత్యనారాయణ

**మోత్కూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు చుక్కల సత్యనారాయణ,గునిగంటి చంద్రశేఖర్ గౌడ్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోత్కూరులో శుక్రవారం బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశమై మాట్లాడారు.దేశ జనాభాలో 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 77 సం.రాలు దాటిన ఇంకా పేదరికం,ఆకలి, నిరుద్యోగం,నయవంచన దోపిడికి గురవుతున్నారని అన్నారు.బీసీలలో చైతన్యం తీసుకురావడానికి మన ఆలోచన సాధన సమితి పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ 15న తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ఆవిర్భవించింది.ఈ సమితికి కటకం నర్సింగ్ రావు వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని,ఈ సాధన సమితిని తెలంగాణలో విస్తరించేందుకు గ్రామ గ్రామాన బీసీలను చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, అందులో భాగంగా మొట్ట మొదటి సారిగా మోత్కూరు మండలంలో బీసీ నాయకులతో సమావేశమైనట్లు తెలిపారు. జనాభాలో మేమెంతో మాకంతే వాటాతో పాటు బీసీలకు



జరుగుతున్న అన్యాయాలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. తాము చేసే ఉద్యమానికి బడుగు,బలహీన వర్గాల ప్రజలు,బిసి నాయకులు పార్టీల కతీతంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మన ఆలోచన సాధన సమితి జిల్లా నాయకులు పాశం సత్యనారాయణ,గూడ చెన్నయ్య, ముద్రబోయిన లచ్చయ్య యాదగిరి గౌడ్, స్థానిక బీసీ సంఘాల నాయకులు ఎడ్ల శ్రీను,నిలిగొండ మత్స్య గిరి, లింగంపల్లి రఘు వర్ధన్,బిరుదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి హేయమైన చర్య: అఖిల్ పాషా

**వలిగొండ, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్ర మూకలను అంతమొందించాలని కోరారు.




హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా,ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్,ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్,ఆజం, ఆరిఫ్, జాహేద్ అబ్బు జమీర్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరులో భూభారతిపై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్, ఆర్డిఓ తదితర అధికారులు నేతృత్వంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.
*-అడ్డగూడూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):*

## కొవ్వొత్తులతో నిరసన తెలిపిన జర్నలిస్టులు



**ధర్మపురి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని కాశ్మీర్ రాష్ట్రంలోని పల్గం గ్రామంలో టెర్రరిస్టులు టూరిస్టులపై చేసిన దమన కాండకు నిరసనగా ధర్మారం మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాశ్మీర్ దమనకాండలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ధర్మారం మండలం టియుడబ్ల్యూజె ఐజేయు మండల అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు.

## కాశ్మీర్ మృతులకు వైద్య సిబ్బంది నివాళులు

**వరంగల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ, కాశ్మీర్ లోనీ పహాల్గాంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని విచక్షణారహితంగా ఉగ్రవాదుల చేసిన దాడిలో మరణించిన మృతులకు ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు, వైద్య సిబ్బంది ఏకధాటిపై శుక్రవారం వరంగల్ జిల్లా వ్యాప్తంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు, సుమన్, అరుణ్ చంద్ర, డాక్టర్ సరోజ మాట్లాడుతూ పహాల్గం లో మంగళవారం పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది మరణించడం బాధాకరమన్నారు. వరంగల్ జిల్లావ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ, గీసుగొండ, రంగశాయిపేట, నెక్కొండ, ఖానోజీపేట, చెన్నారావుపేట, పర్వతగిరి, కేశవాపురం, నల్లబెల్లి, దుగ్గొండి, అలంకానిపేట వైద్యులు అరుణ్ , ఉదయ్, రాకేష్, విజయ్, ఆచార్య, శరణ్య, రమ్య, కిరణ్ వైద్య సిబ్బంది సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో రాణించండి

### వైసిపి మహిళా ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి



**కర్నూలు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలో 26 నుంచి 27 వరకు జరగబోయే ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జట్టు క్రీడాకారులకు కర్నూలు రైల్వే స్టేషన్లో వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రీడలు అంటే తనకు ఎంతో ఇష్టమని రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడా నైపుణ్యంతో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు. క్రీడల వలన మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, జట్టు కోచ్ స్వాతి, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బాలుర జట్టులో కార్తీక్, కిషోర్, శివ చరణ్, అనిల్, నెహ్రూ, మధు, అభిలాష్ రామ్కిరణ్ తిరుమలేష్ మహేష్, భరత్ ప్రవీణ్. బాలికల జట్టులో: మణి, గీతాంజలి, దైవ కృప, ప్రవళిక, బేబీ కుమారి, సంగీత హారిక, సాయి హర్షిత చైత్ర ఉన్నారు

## ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లిం సంఘాల నిరసన



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండించిన మజీద్ కమిటీ సభ్యులు ముస్లిం మైనారిటీ సభ్యులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పవిత్ర శుక్రవారం నమాజ్ తదనంతరం హిల్ కాలనీ మజీద్ నందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ షబ్బీర్, ఉపాధ్యక్షులు ఎస్కె గౌస్, ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల నిర్మాత కామ్రేడ్ ఏలూరి

**కారేపల్లి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కమ్యూనిస్టులకు ప్రాణప్రదమైన వర్గ పోరాటాల నిర్మాత కామ్రేడ్ ఏలూరి లక్ష్మీనారాయణ అని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య కొనియాడారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కామ్రేడ్ ఏలూరు లక్ష్మీనారాయణ 33వ వర్ధంతి సభ శుక్రవారం గాంధీ నగర్ లో పార్టీ మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ నికార్సైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన యోధుడు ఏలూరి లక్ష్మీనారాయణ అని సిపిఎం పార్టీ ఎక్కడ కష్టాలలో ఉన్న అక్కడ పార్టీని,పార్టీ కార్యకర్తలను శత్రుదాడుల నుంచి కాపాడడం ,కేడర్ లో చైతన్యం కలిగించే ప్రావీణ్యత సంతరించడంలో ఏలూరి లక్ష్మీనారాయణ మించిన వారు లేరని అందుకే సిపిఎం రాష్ట్ర,వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. పోడు భూములు మొదలుకొని రైతు, కార్మిక,కూలీల సమస్యలపై వారి బ్రతుకు బాగుకై వర్గ పోరాటాలు నిర్వహించారని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడడంలో ఎలాంటి అలుపు సొలుపు లేకుండా పనిచేసిన నాయకుడు అని నేటి యువతకు ఏలూరి లక్ష్మీనారాయణ ఆదర్శమని పి. సోమయ్య అన్నారు. మతోన్మాదం పెరిగి ఉగ్రవాద దాడులు జరుపుతూ



అమానవీయంగా, పాశవికంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద శక్తులను వెనుకకు కొట్టి నిజమైన ప్రజాస్వామ్యాన్ని, కార్మిక వర్గ రాజ్యాన్ని నిర్మించడమే ఏలూరి లక్ష్మీనారాయణకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. మెజారిటీ – మైనారిటీ మతోన్మాదాలు పెరిగి ప్రజలలో విభజన తీసుకొని వచ్చి అధికారం పొందటం కోసం బిజెపి, ఎంఐఎం వంటి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని చిన్నదైనా పెద్దదైనా మతోన్మాదం ప్రమాదం అని దాని నుంచే ఉగ్రవాద శక్తులు లాభం పొందాలని దీనివలన కార్మిక కర్షక ఐక్యతకు భంగం కలుగుతున్నదని నేటి యువతీ యువకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాద కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఖండిస్తూ పోరాడాలని అదే ఏలూరు లక్ష్మీనారాయణకు నివాళి అని సోమయ్య అన్నారు. ఏలూరు లక్ష్మీనారాయణ స్తూపం వద్ద జెండాను సీనియర్ నాయకులు కేశగాని రామ్మూర్తి ఆవిష్కరించారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర డివిజన్ కమిటీ సభ్యులు వజ్రామారావు బానోత్ బస్సీలాల్ కొండబోయిన ఉమావతి, బానోత్ బస్సీలాల్, సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, కరపటి సీతారాములు,దాసరి మల్లయ్య,వీరన్న,ముక్క సీతారాములు, కే.లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, ఎండి.ఇస్మాయిల్, పండగ కొండయ్య, శాఖ కార్యదర్శిలు ఈసం సలీం, దాసరి సైదులు, ఎస్ కే సైదులు, ఈసాల పగడయ్య, మాధవ్, జరప వీరస్వామి, ఎజ్జు యేసు రత్నం, గడిపర్తి వీరన్న, కేలోత్ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను విజయ వంతం చేయాలి



**వలిగొండ, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఈనెల 27న ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరిన వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలో వస్తున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేసి బయలు దేరవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు..

## తిరుపతిలో జనసేన మానవ హారం




**తిరుపతి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ కాశ్మీర్, పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 3 రోజుల సంతాప దినాలలో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు కాళ్ల మండపం సర్కిల్ వద్ద శాంతయూత మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, మరియు కార్పొరేటర్లు, జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు ఘన సన్మానం



**రామచంద్రపురం, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రామచంద్రపురం మండల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వర్తించిన ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ కు శుక్రవారం ఆర్ సి పురం మీడియా మిత్రులు, పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ శిక్షణ నిమిత్తం ఆర్ సి పురంలో రెండు నెలలపాటు సిబ్బంది కో ఆర్డినేషన్ తో సమర్థవంతంగా విధులు నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణే లక్ష్యంగా పని చేయడంతో పలువురు ఆయన సేవలను ప్రశంసించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో శిక్షణ పూర్తి చేసుకుని విధులు నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా పోలీస్ సిబ్బంది వందన సమర్పణ చేశారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందికి ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. చివరగా దృశ్యాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్రనాథ్, ఏఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మదన్ మోహన్, త్యాగరాజు, సురేష్, రాజశేఖర్, యోబు, మహేష్, వెంకటేష్, దివ్య, సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, ఆకా గుర్రప్ప, తంజావూరు నాగూర్ శెట్టి, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే కారేపల్లిలో భూ భారతి సదస్సు

### హాజరు కానున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 25( నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో శనివారం భూ భారతి సదస్సు నిర్వహించినట్లు ఈ కార్యక్రమం మండల పరిధిలోనే వైయస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ప్రకటనలో తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించుకొని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ ముజుమెల్ ఖాన్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు హాజరవుతున్నట్లు సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకునేందుకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మధిర, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిలుకూరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ రాళ్ల బండి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆలూరు సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, పతైవరపు సంగయ్య,ముచ్చ వెంకయ్య బాబు, పులిబండ సత్తిబాబు,రావిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో ఫైర్ సేఫ్టీ వీక్

**చింతూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** అగ్ని భద్రతా అవగాహనను ప్రోత్సహించడానికి మా నిరంతర ప్రయత్నాలలో భాగంగా, మేము 21 నుండి 25వ తేదీ వరకు అగ్ని భద్రతా వారోత్సవాన్ని జరపడం జరిగింది. ఈ అగ్ని భద్రతా చర్యల ప్రాముఖ్యత, హస్పిటల్, ఇళ్ళు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో మంటలను ఎలా నివారించాలో సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఫైర్ సేఫ్టీ అధికారులు అగ్ని నివారణ చిట్కాలు, సంభావ్య అగ్ని ప్రమాదాలను ఎలా గుర్తించాలో, వాటిని నివారించడానికి చర్యలు తీసుకోవడం ఎలాగో చెప్పటం జరిగింది. అలానే అత్యవసర సంసిద్ధత కోసం అగ్నిమాపక తరలింపు ప్రణాళికను కలిగి ఉండటం, క్రమం తప్పకుండా కసరత్తుల ప్రాముఖ్యతను వివరించారు. అగ్ని భద్రతా పరికరాలు అగ్నిమాపక యంత్రాలు, పొగ డిటెక్టర్లు, ఇతర భద్రతా పరికరాల సరైన ఉపయోగం, నిర్వహణను వంటి విషయాలు చెప్పారు. అగ్ని భద్రతా వారంలో వర్క్‌షాప్‌లు, సెమినార్లు అగ్ని భద్రత, నివారణపై ఇంటరాక్టివ్ సెషన్‌లు సిబ్బందికి నిర్వహించారు. అగ్ని భద్రతా కసరత్తులు, అగ్ని తరలింపు విధానాలు, అత్యవసర ప్రతిస్పందన ప్రదర్శనలు నిర్వహించారు. అలానే డా కోటిరెడ్డి సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అగ్ని భద్రతను తీవ్రంగా పరిగణించాలని, అగ్నిప్రమాదాలను నివారించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మేము కోరుతున్నామని అగ్ని-సురక్షిత సమాజాన్ని సృష్టించడానికి కలిసి




పనిచేద్దాం అని ఆయన కోరారు. అగ్ని భద్రతకు ప్రాధాన్యత ఇద్దాం, మన జీవితాలను, ఆస్తిని కాపాడుకుందాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా కోటిరెడ్డి సూపరింటెండెంట్, డా కౌశిక్ రెడ్డి ఆర్థోపెడిక్, డాక్టర్ సాయి కిషోర్ రెడ్డి జనరల్ పిజిసియన్, డా.జ్యోష్న ప్రియ ఈ యన్ టీ, ఎస్ ఎన్ సి యూ డా సుధీర్, డాక్టర్ భరద్వాజ్, ఫైర్ సేఫ్టీ అధికారులు, హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు భారీగా తరలి రండి

### వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్

**కారేపల్లి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ 25వ ఆవిర్భవ బహిరంగ సభకు సింగరేణి మండలం నుండి భారీగా కదలి రావాలని బిఆర్ఎస్ నాయకులకు ,శ్రేణులకు, ఉద్యమకారులకు వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పిలుపునిచ్చారు. సింగరేణి మండలం లో సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కాంపు కార్యాలయంలో పార్టీ సన్నాహంక సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల ప్రకారం 27వ తేదీన జరగబోయే ఆవిర్భావ వేడుకకు సింగరేణి మండలం నుంచి అధికంగా హాజరుకావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పదవులను కాపాడుకునేందుకే సమయం మొత్తం వృధా చేస్తున్నారని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్లులోని ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు తరలి వెళ్లేందుకు స్థానిక



నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలు ప్రజలు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పార్టీ ఏర్పడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా 25 సంవత్సరాల గులాబి పండుగ వేడుకల్లో ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యం

### ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ రాము నాయక్



**డోర్నకల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని డోర్నకల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ రాము నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజాసంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నారని ప్రజా పాలన లక్ష్యంతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మిస్తూ ప్రతి రేషన్ కార్డ్ దారుడికి సన్న బియ్యం అందిస్తూ మహిళల అభ్యుదయం కోసం గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉచిత బస్సు ప్రయాణం రైతు సంక్షేమం కోసం రైతు భరోసా ఎకరానికి ఆరు వేలు రైతు రుణ మాఫీ రెండు లక్షలు పండించిన వడ్లకు కింటాకు 500 బోనస్ అందిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్యం అందిస్తూ భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ను మరువకూడదని, నియోజకవర్గంలోని సుమారు 1 58 గ్రామాలలో సిసి రోడ్లు హాయ్ వోల్టేజ్ లైట్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికలలో అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని రాము నాయక్ కోరారు.

# మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని కఠినంగా శిక్షించాలి

### కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు




**మేడిపల్లి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని నగర పరిధిలోని అమరవీరుల స్తూపం వద్ద క్యాండిల్లు వెలిగించి మౌనం పాటించి అనంతరం ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం సిగ్గుచేటుగా పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి. రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, బాలరాజు, పింగళి జోగిరెడ్డి, శ్రీరాములు, చిత్ర సంతోష్, కిరణ్ నాయక్, రమేష్, కళ్యాణి, చందన తదితరులు పాల్గొన్నారు.


## చేనేతల సమస్యలు పరిష్కరించాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



**మోత్కూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేనేత,జౌలి శాఖ డెవలప్ మెంట్ అఫీసర్ డిఓ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం గంజి మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికునితోపాటు అనుబంధ కార్మికులను అనుమతించాలని,నూలు సబ్సిడీ క్రింద కార్మికునికి అనుబంధ కార్మికులకు నగదు బదిలీ ద్వారా ప్రతీ నెల రూ.3 వేలు వారి బ్యాంక్ ఖాతల్లో జమ చెయ్యాలని,ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫిని రెండు లక్షల వరకు చెయ్యాలని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పరిశ్రమ,కార్మికుల ఉపాధికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. చేనేత రక్షణకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు,జెల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి లో గృహిణి అదృశ్యం



**మేడిపల్లి, ఏప్రిల్ 25, (నిఘా న్యూస్):** గృహిణి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాచవాని సింగారం గ్రామంలో నివసించే ప్రమీల (50) తన చిన్న కూతురు కల్పన (29) కి 10 సంవత్సరాల క్రితం ఆరుట్ల నివాసి అయినా బాలాజీ గౌడ్ తో పెళ్లి జరిపించడం జరిగినది. వీరికి ముగ్గురు పిల్లలు. రెండు నెలల క్రితం కల్పన తన చిన్న కూతుర్ని తీసుకొని కాచవాని సింగారంమైన తన అమ్మగారింటికి రావడం జరిగింది. ప్రస్తుతం అక్కడే ఉంటుంది. గత కొంతకాలం నుండి కల్పన తనలో తానే మాట్లాడుకోవడం జరుగుతుంది. అయితే తేదీ ఏప్రిల్ 23న మధ్యాహ్నం రెండు గంటలకు ఇప్పుడే గంటలో తిరిగి వస్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదు. చుట్టూ ప్రక్కల తన బంధువులను ఎవరిని అడిగిన సమాచారం తెలవకపోవడంతో ప్రమీల మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. కల్పన గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే మేడిపల్లి పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి తెలిపారు.

## పటేల్ గూడెంలో కొవ్వొత్తుల ప్రదర్శన



**ఆలేరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని పటేల్ గూడెంలో గ్రామస్తులు పహెల్ గావ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కాశ్మీర్, లో హిందువులపై ఉగ్రవాదులు దాడికి నిరసనగా ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు మౌనం పాటించి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పటేల్ గూడెం ప్రజలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆలేరులో భాజపా కొవ్వొత్తుల ప్రదర్శన



**ఆలేరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాజపేట మండల కేంద్రంలో కాశ్మీర్ టూరిస్టుల మీద జరిగిన టెర్రరిస్టు దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించినారు తుపాకుల బాంబులతో హిందూ ధర్మం మీద దాడి చేస్తే ప్రతి దాడి భయంకరంగా ఉంటారని రాజపేట భాజపా శ్రేణులు తరఫున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండలం పార్టీ అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి భాజపా సీనియర్ నాయకులు ఎర్ర గోకుల వినోద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగామ ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన మహేష్ కుమార్ గౌడ్.

*-ఆలేరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):*

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి రెడ్యా



**డోర్నకల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** బంధాలు అనుబంధాలకు వివాహ బంధం జీవితంలో మనిషి జీవనానికి తోడు నిలుస్తుందని మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ మండలంలోని దుబ్బ తండా గ్రామ మాజీ సర్పంచ్ అజ్మీర భారతి బాల్య నాయక్ అన్న కుమారుడు అజ్మీర నవీన్ సంధ్యాల వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి జీవితంలో సుఖ సంతోషాలు ఆరోగ్యాలతో ఉండాలని దీవించారు. వారి వెంట మాజీ సొసైటీ చైర్మన్ రాయల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ చే రెడ్డి బిక్షం రెడ్డి, ఇంజన్ కృష్ణయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు అయుబు పాషా, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్, కాడెం బాబు, రాయల నరేష్, బజూరి వెంకట రెడ్డి, దుబ్బ తండ మాజీ ఉప సర్పంచ్ బాదావత్ మోహన్, బడేటి ఉప్పలయ్య నందిగామ జనార్దన్ రెడ్డి అజ్మీర రవి పీకే ఉపేందర్ పాల్గొన్నారు.

## భూ సమస్యలపై ఫిర్యాదులను ప్రోత్సహించండి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. భూభారతి చట్టం అమలుకు ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మద్దూరు మండలంలోని దమ్ ఘన్ పూర్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ తో కలిసి సందర్శించారు. దమ్ ఘన్ పూర్ సదస్సులో 42 మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా నేటికి స్థలాలను మాత్రం కేటాయించలేదని బాధితులు సదస్సులో కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ బాధితులను నుంచి దరఖాస్తులు తీసుకుని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తహసిల్దార్ మహేష్ గౌడ్ కు సూచించారు. గ్రామాలలో ఎక్కువగా రైతులు ఎలాంటి భూ సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారని అక్కడి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల చిన్న చిన్న సమస్యలను అధికారులు మోకా లోనే పరిష్కరించా లన్నారు. అనంతరం కలెక్టర్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని భూ భారతి ఫైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ఇంతవరకు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో గ్రామాల వారీగా రైతులు ఇచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యల పై గంట పాటు అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీఓ రామచంద్ర నాయక్, ఫైలెట్ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి యాదగిరి, రెవెన్యూ అధికారుల బృందంతో సుదీర్ఘంగా చర్చించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.

## చిలుకా నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర




**చిలుకానగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిలకానగర్ లోర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేడ్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, ఆగం రెడ్డి, కొంపల్లి బాలరాజు, బొట్టు రాజేష్, నల్లవల్లి మహేందర్ అమరేశ్వరి, గండికోట గణేష్, దండుగుల్ల శంకర్, మాము నజీర్, శ్రీరాములు, జంగన్న, సుబ్బారావు, నారోజు రాధాకృష్ణ, అమర్, సత్యం, బీఎం. కిరణ్, జగదీశ్వర్, పిట్టల సాయిలు,పాశం శ్రావణ్, సురేష్ గుప్తా, అల్తాఫ్ అర్జున్, గీత, సంపూర్ణ, సమత, రంగమ్మ, బి.జ్యోతి, కె.జ్యోతి, విజయ, భాగ్యలక్ష్మి, సునీత, నౌకాంత్ రెడ్డి, కిరణ్, సోనా, సందీప్, విక్కీ, ప్రణీత్, అభినయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార మార్గాలు ఇక సులభం

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశా పేట్టిన భూ భారతి చట్టం ద్వారా 90 శాతం భూ సమస్యలు మండల స్థాయి కార్యాలయంలోనే పరిష్కారం కానున్నవని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పే ర్కొన్నారు. శుక్రవారం జాహిరాబాద్ లో నియోజకవర్గంలోనీ కోహిర్,ఝురాసంఘం, న్యాలకల్ మండలలలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాధురి క్రాంతి ,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులకు భూ హద్దులు పక్కగా నిర్ణయ%శీ% కానున్నవని తెలిపారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. భూభారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టి%శీ%దిని పేర్కొన్నారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే




కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చుని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చుని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చుని అన్నారు.

ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. అనంతరం సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తూ రైతు ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.భూ భారతి చట్టంతో రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఝురాసంగం మండలంలో ఏర్పాటు చేసిన భూ భారతి కార్యక్రమం లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో ఉన్న విధానాలను ప్రజలకు నివృత్తి చేయాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ–సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చుని వెల్లడించారుఈ సదస్సులలో ఆర్డీవో రాంరెడ్డి , తాసిల్దారు బాల శంకర్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి: సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**ఘట్ కేసర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ ఎన్ టి పి సి చౌరస్తా వద్ద మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, నివాళులర్పించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన కిరాతక ఉగ్రవాద దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘోర ఘటన పట్ల తీవ్ర ఆవేదన, సంతాపం వ్యక్తం చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడి జీవితానికి రక్షణ ఉండాలని నమ్మే మన రాజ్యాంగ భావజాలాన్ని నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా ఇటువంటి ఉగ్రవాద హింసాత్మక చర్యల్ని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా




ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కోల్పోయిన కుటుంబంకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ , సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, పోలగొని సహదేవ్ గౌడ్, పొలగోని ప్రభాకర్ గౌడ్, దేవేందర్ ముదిరాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగరాజ్ గౌడ్, మహిళా నాయకురాలు వంగాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకిటి యుగంధర్ రెడ్డి, వినోద్ కుమార్, వినయ్, మధుకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి



**ముస్తాబాద్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండల రెవెన్యూ అధికారి సురేష్ అధ్యక్షతన జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు.భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సులో ముందుగా ధరణి చట్టం భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని పేర్కొన్నారు.భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చన్నారు.భూ సమస్యలు హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్ తో అలాగే మ్యాప్ తో పాస్ పుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు. దీంతో రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు ఉండి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూభారతి చట్టంతో ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అర్హులందరూ చట్టాన్నిసద్వినియోగం చేసుకొని హక్కులను పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహశీల్దార్ సురేష్, తదితరులు ఉన్నారు.

## టెర్రరిస్టుల దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి




### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

### సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మానవహారం

**కొత్తగూడెం, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** జమ్మూ–కాశ్మీర్ పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవాహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహాల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహెూమాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గొనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నేడు సిపిఐ భారీ ర్యాలీ

### సిపిఐలో చేరనున్న వరద ఆయన అనుచరులు 1000 మంది




**ఖమ్మం, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా తెలిపారు. నగరానికి చెందిన ప్రముఖుడు వరద నర్సింహారావు తన 1000 మంది అనుచరులతో సిపిఐలో చేరుతున్న సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. చేరికలను పురస్కరించుకుని ఖమ్మం ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభా స్థలి వరకు 1000 మందితో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు.బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు, మాజీ -ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా -సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానాతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## మే 15న పలమనేరు గంగమ్మ జాతర

### 14న శిరస్సు మెరవణి, 16న జలధి.

### ఈ నెల 30న పండుగ చాటింపు

### ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్



**పలమనేరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పలమనేరులో ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ తిరుపతి గంగమ్మ జాతర ఈ ఏడాది మే 15న నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఆ మేరకు జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మరియు పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులతో పాటు, పట్టణ ప్రముఖులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్ మీడియాకు జాతర విశేషాలను తెలియజేశారు. ఈనెల 30న గంగమ్మ చాటింపు, వచ్చే నెల 14న అమ్మవారి శిరస్సు మెరవణి,15న అమ్మవారి విశ్వరూప దర్శనం,16న అమ్మవారి జలధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతరకు పలమనేరు నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి బాలాజీ, నాయకులు బ్రహ్మయ్య,కుట్టీ, గిరి,అములు, మురళీకృష్ణ, సుబ్బు,అరుణ్, హరీష్,జగా లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

**దమ్మపేట, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** పహల్గాం ఉగ్రదాడిని దమ్మపేట గ్రామ ప్రజలు ఖండించారు. గ్రామ పెద్దలు, యువత, పాత్రికేయులు శాంతిర్యాలీలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జి.సి.సి పెట్రోలు బంక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి, ఉగ్రవాదులు చేసిన చర్యను తీవ్రంగా ఖండించి, ఈ ఉగ్రదాడి హిందువుల మీద చేసిన దాడి అని, ఈ ఉగ్రదాడితో హిందువులు ఏకమవ్వాలి అనే పరిస్థితి వచ్చింది అని, ఈ దాడిలో ముఖ్యంగా మగవాళ్ళను బట్టలు ఊడదీసి సున్తీ చేసుకున్నారో లేదో చూసి చంపడం అనేది భారతదేశపు ప్రతి హిందువు గమనించాలి అని, భవిష్యత్తు భావి తరాల మనుగడ ప్రశ్నార్థకంగా ఉండకూడదు అంటే బాధ్యతతో ప్రతి హిందువు చేసే కార్యక్రమం కి తప్పనిసరిగా పాల్గొని సహాయ, సహకారాలు అందించాలి, కులాలు కాదు మనమంతా హిందువులు అనే భావనకు రావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, దారా మల్లిఖార్జునరావు, దారా ప్రసాద్, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, గోపికృష్ణ యాదవ్, దారా కిషోర్, దారా నరసింహారావు, పసుమర్తి మురళీ, అక్కం సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు, మళ్ళా చిన్నా, గట్ల శ్రీనివాసరావు, పసుమర్తి పుల్లారావు, పిట్టల శ్రీను, మండవల్లి సురేష్, మిట్టపల్లి సురేష్, గట్ల నాగరాజు, మేడిది రామకృష్ణ, నల్లగట్ల సత్యంబాబు, మురికి రాంబాబు, జ్ఞానదృష్టి శ్రీను, దొడ్డ వినోద్, కారుమూరి సతీష్, రూపా నాగరాజు, మిడత శ్రీను, చారుగుండ్ల ప్రదీప్, గుళ్ళ రాంబాబు, అత్తులూరి సతీష్, పర్సా రామేశ్వరరావు, లక్కీ, నగేష్, గొడుగు మురళి, పానుగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకులలో కనీస సౌకర్యాలు కల్పించండి

### మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరుణ్

**పెబ్బేరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో పెట్రోల్ పంపు నిర్వాహకులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, డిఎస్ఓ కాశీ విశ్వనాథ్‌కు మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరుణ్ పిర్యాదు చేశారు.వినియోగదారుల హక్కులైన మంచినీటి వసతి, టాయిలెట్, గాలి పంపు సౌకర్యము, అగ్నిమాపక నిరోధక యంత్రాలు, మెడికల్ కిట్, అత్యవసర సమయంలో ఫోన్ చేసుకునే సౌకర్యం ప్రతి పెట్రోల్ పంపు నిర్వాహకులు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# విజ్ఞాన భారతిలో వీడియోల కలకలం

- విద్యార్థినుల ప్రైవేట్ వీడియోలు తీసిన వార్డెన్
- ఆందోళనకు దిగిన విద్యార్థులు
- ఉద్రిక్తంగా మారిన వీబీఐటీ కళాశాల



**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** హాస్టల్ వార్డెన్ విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు,ఫోటోలు తీసి ఇతరులకు పంపిస్తున్నారని ఆరోపిస్తూ వీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించి కళాశాల ముందు ఆందోళనకు దిగారు. దింతో కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ శివారులోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల(వీబీఐటీ) లో బాలికల హాస్టల్ వార్డెన్‌గా రూప విధులు నిర్వర్తిస్తుంది. ఆమే ఇటీవల విద్యార్థినుల ప్రైవేటు ఫోటోలు, వీడియోలు తీసి ఇతరులకు పంపిణీ చేస్తున్నట్లు విద్యార్థినులు గుర్తించారు. శుక్రవారం అనుమానం వచ్చిన విద్యార్థినులు ఆమే ఫోన్ లాక్కుని చూడగా అందులో విద్యార్థినుల, వీడియోలు, ఫోటోలు కనిపించాయి. వాటిని బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ సత్య నారాయణకు పంపిస్తున్నట్లు గుర్తించి ఆందోళనకు దిగారు. కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల గేటు వద్దకు వచ్చి వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్య నారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని ఆందోళనకు దిగారు. దింతో ఘట్ కేసర్ పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను శాంతింప చేసేందుకు ప్రయత్నించారు. వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణ లను సస్పెండ్ చేసేవరకు ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. విషయం కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లగా ఇద్దరు ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడంతో ఆందోళన విరమించారు. విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు, ఫోటోలు తీయడం చట్టరీత్య నేరమని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని పోలీసులు తెలిపారు.

## సాగర్ డ్యామ్ ను సందర్శించిన కెఆర్ఎంబి బృందం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్(కే.ఆర్.ఎం.బీ) చైర్మన్ అతుల్ జైన్ శుక్రవారం నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా నాగార్జునసాగర్ డ్యాం సందర్శించడం జరిగింది.అనంతరం నాగార్జునసాగర్ డ్యామ్, గ్యాలరీ, క్రస్ట్ గేట్లు, వాక్‌వే బ్రిడ్జి, స్పిల్‌వే, ఎడమ, కుడి జల విద్యుత్తు కేంద్రాలను పరిశీలించారు.అనంతరం ఎన్ఎస్పీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.అంతకు ముందు నాగార్జునసాగర్ చేరుకున్న వీరిని ఎన్ఎస్పీ అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణతో పాటు ఆంధ్ర ఎన్ఎస్పీ అధికారులు , డ్యాం ఎస్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడులు ఇస్లాంకు వ్యతిరేకం

### చేవెళ్ల మండల మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాసిత్ పాషా



**చేవెళ్ల, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** కాశ్మీర్ ప్రాంతంలోని పహల్గాలో అమాయక పర్యాటకులపై జరిపిన ఉగ్రదాడి అమానుషమని చేవెళ్ల మండల మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాసిత్ పాషా( బాబర్) విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మైనార్టీలు తమ నమాజ్ ముగించుకుని పెద్ద ఎత్తున గ్రామంలో ఉగ్రదాడి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జై భారత్ జై జై భారత్ అంటూ పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు సయ్యద్ బాబర్ మాట్లాడుతూ పహాలగలో జరిగిన టెర్రరిస్టుల దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది పాకిస్థానీల పిరికిపంద చర్యగా అభివర్ణించారు. చనిపోయిన వారి ఆత్మ కు దేవుడు శాంతిని చేకూర్చాలని మౌనం పాటించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఘటనతో యావత్తు దేశ ప్రజలు శోక సముద్రం లో మునిగి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కులం ఏ మతం అని అడిగి మరీ చంపడం హేయమైన చర్యగా పేర్కొన్నారు . మతాల పేరుతో దాడి చేయడం ఇది ఇస్లాంకి పూర్తి వ్యతిరేకమని తెలిపారు. భారత ప్రజలు అందరూ ఐక్యతతో ఉండి ఉగ్రవాదుల అంతు చూడాలన్నారు. దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి కుటుంబ భావన కలిగిన భారతదేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు. పరస్పర సహకారం సహనంతో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒరిగేది ఏమీలేదని అన్నారు. పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుం బాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి చర్యలు కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఐక్యతతో ఈ దుశ్చర్యలను తిప్పి కొట్టాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామంలో ఉన్న ముస్లిం ప్రజలు నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## భక్తి భావం మనసును శుద్ధి పరుస్తుంది

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందికొట్కూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** భగవత్ కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయ శంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**బోడుప్పల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కమిషనర్ శైలజ కొరడా ఝులిపించారు. బోడుప్పల్ ఆర్ ఎన్ ఎస్ కాలనీలో గల విజన్ పీజీ కళాశాల యాజమాన్యం రోడ్డును ఆక్రమించి అక్రమంగా బిల్డింగ్ నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పై అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.శుక్రవారం పోలీసు బందోబస్తుతో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. కార్పొరేషన్ లో అనేక అక్రమ నిర్మాణాలు, షెడ్డు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలో వాటిపై కూడా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎ.శైలజ హెచ్చరించారు. కూల్చివేతలను అడ్డుకున్న పలువురిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి కావ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద దవాఖానకు సుస్థి


### ప్రైవేటుకు మందులు రాస్తూ కమిషన్లను కొట్టేస్తున్న డాక్టర్లు

### ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మందులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి



**వరంగల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** వరంగల్ప్రభుత్వ ఆయుర్వేద దవాఖానకు సుస్థిలో ఉన్న అనంతలక్ష్మి ఆయుర్వేద దవాఖాన గత ఎనిమిది మాసాలుగా సరైన వైద్యం లేక మందులు ఇవ్వలేక నామమాత్రంగా నడుస్తున్నది తమకు నిధులు లేవని ప్రభుత్వం నుండి మందులు అందడం లేదని వైద్య సిబ్బందిని నియమించడం లేదని దవాఖాన సూపరింటెండెంట్ చెబుతున్నారు. మందులు అందించకుండా వైద్యులను నియమించకుండా మరి ఈ వైద్యం ఎలా కొనసాగిస్తున్నారో ప్రభుత్వం దవాఖాన నిర్వాహకులు తేల్చాలి. భారతీయ ప్రాచీన వైద్యం ఆయుర్వేదమని ఇంగ్లీష్ అనే అల్లోపతి వైద్యం మీద నమ్మకం లేక ఆయుర్వేదం కోసం గ్రామాల నుంచి వస్తున్న పేద వైద్యులకు గత ఆరు ఏడు మాసాలుగా వరంగల్లో ఉన్న ఆయుర్వేద దవాఖాన వైద్యం గాని మందులు గాని పూర్తి స్థాయిలో ఇవ్వలేక పోతున్నది ఐదు రకాల మందులు రాస్తే అందులో ఒక రకం కూడా ఉండడం లేదు వివిధ రకాల వైద్యాలకు ఒకటి లేదా ఇద్దరు వైద్యులే దవాఖాన మొత్తం నడిపిస్తున్నారు ఈ విషయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర వైద్యశాఖ చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో వైద్యులను నియమించి మందులు అందించి పూర్తిస్థాయి వైద్యం నిర్వహించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కానీ ప్రభుత్వంలో ఉన్న వైద్యులు అల్లోపతి నేచురోపతి ఆయుర్వేదం, ఆయుష్ వైద్యం చేస్తున్న వైద్యులు ప్రైవేట్ వైపే మొగ్గు చూపుతూ పరీక్షలు అవసరం ఉన్నా లేకున్నా బయటకు మందులు రాసుడు బయట వారు ఇచ్చే పర్సంటేజీలకే మొగ్గుచూపుతూ పేద రోగుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయాల పట్ల ప్రభుత్వం జవాబుదారీ తనంగా వ్యవహరించి దవాఖానాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకొచ్చి సక్రమంగా పనిచేసేలా పేద రోగులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేశారు. వైద్యులు ఇప్పటికైనా తమ సేవలు మానవతా దృక్పథ్యంలో నిర్వహించాలని కోరారు.

## నేటి నుంచే స్పౌజ్ పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ



**చిట్వేల్, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే భార్యకు తదుపరి నెల నుంచే పింఛన్ అందించేలా స్పౌజ్ కేటగిరీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చిట్వేలు తహసీల్దార్ మోహన్ కృష్ణ తెలిపారు. శుక్రవారం చిట్వేలులో ఆయన మాట్లాడుతూ అర్హులైన మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు తన ఆధార్ కార్డు తదితర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాలలో అందించాలన్నారు. శుక్రవారం నుంచే వివరాలు స్వీకరిస్తారని ఆయన తెలిపారు.

## మద్దినాయనపల్లి చెరువుపై...

# అక్రమ కట్టడాలను తొలగించాలి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన,ఎంపీడీఓ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పిటిసి నంగా పద్మజబాబు రెడ్డి, తాసిల్దార్ సంతోష్ సాయి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేశారు.ఎమ్మెల్యే పులివర్తి నాని'కి ఎంపీడీఓ,అధికారులు,ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.పాకాల మండలంలోని సమస్యలను అధికారులను, ప్రజాప్రతినిధులను, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. మద్దినాయనపల్లి చెరువు పై అక్రమ కట్టడాలను తొలగించాలని అధికారులకు ఆదేశించారు.వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి అన్నారు.వ్యవసాయానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. వెటర్నరీ అధికారులు మండలంలోని రైతులను గుర్తించి,వారికి గోకులాలు మంజూరు చేసి షెడ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పునవర్తి నాని అన్నారు. పాకాల మండలంలోని పలు పంచాయతీలలోని త్రాగునీటి సమస్య,విద్యుత్ సమస్య,స్ట్రీట్ లైట్లు,డ్రైనేజ్, వాటర్ ట్యాంక్ ఇతర సమస్యలను త్వరగతన సమస్యను పరిష్కరించాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. పాకాల మండలంలో సుమారు 890 అభివృద్ధి పనులకు 85 కోట్ల 21 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు.ప్రజలందరికీ వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను, సెక్రటరీలకు తెలియజేశారు.గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు,మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు.ఇంటి పట్టాల మంజూరులో పంచాయతీ స్థాయిలో కొంత మంది బినామీ పేర్లతో నమోదు చేసుకున్నట్లు,నా దృష్టికి వచ్చినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు.అలాకాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.



## గాదెల వీఆర్‌ఏ పై దాడి

### కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలి : సిఐటియు



**రైల్వే కోడూరు, ఏప్రిల్ 25 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లె మండలం, గాదెల వీఆర్ఏ, గ్రామ సేవకుడు, కె.పెంచలయ్య, విధి నిర్వహణలో భాగంగా రీ సర్వే నోటీసులు పంపిణీ చేసేందుకు వెళ్లారు. ఆ గ్రామంలో నివాసి కె. మనీ, కర్రతో తల పైన దాడి చేయగా, తీవ్ర రక్త గాయాలయ్యాయని, తక్షణం అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులకు పాల్పడితే ఉద్యోగస్తులు ఎవరు ఉద్యోగం చేయలేరని ఆందోళన వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి, అరెస్టు చేయకుంటే, వీఆర్ఏలతో, ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com